క్లుప్తంగా

పోస్టులు మంజూరు చేయాలి

మణుగూరురూరల్: విద్యుత్ సంస్థల్లోని కార్మికుల విభాగంలో శాంక్షన్ పోస్టులను మంజూరు చేయాలని టీఎస్‌పీఈయూ–1535 సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ నజీర్ జెన్‌కో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మణుగూరులో జరిగిన సంఘం కేంద్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సిబ్బంది కొరత వల్ల కార్మికులపై పనిభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మిక సమస్యలపై బీటీపీఎస్ సీఈ బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సెంట్రల్ ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ, జెన్‌కో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రాము, జి.కుమారస్వామి, ఎన్‌పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగ శ్రీను, మూర్తి, సెంట్రల్ కమిటి కోశాధికారి పుట్ట నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

గృహోపకరణాల పంపిణీ

కరకగూడెం: సమాజ సేవ మానవతా విలువలకు ప్రతిరూపమని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన నీలాద్రిపేటలో 'ఆధార్ స్వచ్ఛంద సంస్థ' వ్యవస్థాపకులు తొలెం రమేష్ ఆధ్వర్యంలో గృహోపయోగ వస్తువుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సీఐ.. సుమారు 45 కుటుంబాలకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక గ్రామానికి చెందిన రిపోర్టర్ పర్శబోయిన రాధాకృష్ణ తండ్రి లక్ష్మయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాధాకృష్ణ కుటుంబసభ్యులను పరామర్శించారు. పలు పార్టీల నాయకులు లక్ష్మయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు. వారిలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, కొల్లు మల్లారెడ్డి, మర్రి మల్లారెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే కోరం..

గుండాల: ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం పరామర్శించి సంతాపం ప్రకటించారు. ఆళ్లపల్లి మండలం మర్కోడు పంచాయతీ పెద్దూరు గ్రామానికి చెందిన చీమల నరసయ్య అనారోగ్యంతో వారం క్రితం మృతి చెందిన సంఘటన విధితమే. కాగా బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆళ్లపల్లి మండలంలో పర్యటించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తుడుందెబ్బ మహాసభలు

గుండాల: డిసెంబర్ 22, 23వ తేదీలలో ములుగు జిల్లా కేంద్రంలో జరుగనున్న తుడుందెబ్బ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో గోవింద నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు దుగ్గారపు వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నాయకులు పూణెం శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు వజ్జ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కరకగూడెం: ఏజెన్సీలో పూర్వం నుంచి నివసిస్తున్న నేతకాని కులస్తుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది దుర్గం మారుతి నేత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం రాళ్లవాగు వద్ద ఏర్పాటు చేసిన నేతకాని చైతన్య సభలో పాల్గొని మాట్లాడారు. సంఘం నాయకులు దుర్గం ప్రేమ్ కుమార్, జాడి శ్రీనివాసరావు, జాడి పద్మ, కొండగర్ల కోటేశ్వరరావు, దుర్గం కోటేశ్, రాజు, జాడి నరేంద్ర, జాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడి వర్ధంతి

దుమ్ముగూడెం: తూరుబాక గ్రామంలో మందపాటి అనంత జయరామిరెడ్డి 26వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. జయరామిరెడ్డి తూరుబాకలో తన సొంతభూమిని ప్రజలకు పంచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందపాటి సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి లింగయ్య, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ చందు, బొల్లోజు వేణు, రాచకొండ సురేష్, గంధం రామకృష్ణ, అన్నం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో ధరల మోత

- షాపులు, క్యాంటీన్లలో అధిక ధరలకు అమ్మకాలు
- ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్న వైనం
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



బస్టాండ్ ఆవరణలో తినుబండారాలను కొనుగోలు చేస్తున్న ప్రయాణికులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్ యజమానులు అధిక ధరలతో వస్తువులను విక్రయిస్తున్నారు. సాధారణంగా ఆర్టీసీ బస్టాండ్‌లో తినుబండారాల షాపులో ఎమ్మార్పీ ధరలకే వస్తువులను అమ్మాల్సిన ఉంటుంది. కాని ప్రతి వస్తువుపై ప్రజల వద్ద నుంచి ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నారు.

ఎమ్మార్పీకి మించి వసూళ్లు..

బస్టాండ్లలోని షాపుల్లో వస్తువులు, తినుబండరాలను నిబంధనల ప్రకారం ఎంఆర్‌పీకే అమ్మాలి. షాపులు దక్కించుకున్న యాజమానులకు ఇచ్చే అగ్రిమెంట్లలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తారు. అయితే ఈ నిబంధన అమలు కావడం లేదు. రూ.10 ఎంఆర్‌పీ ఉన్న వస్తువును రూ.15 కంటే పైగానే అమ్ముతున్నారు. తినుబండరాలు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ సైతం ఇదే తరహాలో విక్రయిస్తున్నారు. రూ.20 ఉన్న నీళ్ల బాటిల్‌ను రూ.30కి అమ్ముతున్నారు. ఇదేంటని ప్రయాణికులు అడిగితే 'ఇది ఆర్టీసీ బస్టాండ్.. ఇక్కడ ఇలాగే ఉంటుంది. మీకు ఇష్టముంటే కొనండి. లేకపోతే లేదు'అని బాహాటంగా మొహం మీద ప్రయాణికులకు చెప్పేస్తున్నారు. దీంతో ప్రయాణికులు బయట షాపుల వద్దకు వెళ్లే సమయం లేకపోవడంతో తప్పని పరిస్థితిలో అక్కడే తినుబండారాలను కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న క్యాంటీన్లు, టిఫిన్లు, కాఫీ ధరలు బయట వాటి కంటే అధికంగా ఉన్నాయినే ఆరోపణలు వినిపిస్తుయి. ఇక్కడ ఉదయం పూట ఓ రేటు రాత్రి సమయంలో ఓ రేటు అమలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రయాణికుల వద్ద దోపిడీ చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కనీసం చూడకపోవడం పర్యవేక్షించడం లేదు. దీంతో సంబంధిత శాఖ అధికారులకు వారి వాటా వెళ్తున్నట్లు ప్రయాణికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

ప్రదర్శనల వరకే ధరల పట్టిక..

షాపుల్లో అమ్మే వస్తువుల పేర్లు, వాటి ఎమ్మార్పీ పట్టికను ప్రయాణికులకు కనిపించేలా పెట్టాలి. అందులో చూపిన ధరలనే అమ్మాలి. కానీ ఒకటి రెండు షాపుల వద్ద తప్ప ధరల పట్టిక ఎక్కడా కనిపించదు. పట్టిక ప్రదర్శనకు పెట్టిన వాళ్ళు సైతం దీనిని అమలు చేయకపోవడం గమనార్హం.

చర్యలు ఇలా..

ఎమ్మార్పీ నిబంధనను అతిక్రమిస్తే మూడంచెల తరహాలో చర్యలు తీసుకుంటారు. మొదటి సారి రూ.500, రెండో సారి రూ.1000 జరిమానా విధిస్తారు. మూడో సారి కూడా ఆదే షాపుపై కేసు నమోదు అయితే షోకాజ్ నోటీసు ఇచ్చి షాపు టెండరు లైసెన్స్ రద్దు చేస్తారు. కానీ భద్రాచలంలో అధికారులు ఒకసారి కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేనట్లు సమాచారం.

బాల్య వివాహాలు నేరం

మణుగూరుటౌన్: బాల్య వివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సీఐ సతీష్ అన్నారు. బుధవారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు అనేవి సామాజిక దురాచారం అనాదిగా కొనసాగుతోందని, దీనిని సమూలంగా నిర్మూలించాలని అన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను వివరించారు. బాల్య వివాహాలు జరిగే సమయంలో చెల్డ్ హెల్ప్‌లైన్ 1098కి ఫోన్ చేసి వివరాలు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎయిడ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సతీష్‌కుమార్

చిన్నారికి ఎల్‌ఓసీ అందజేత

దమ్మపేట: వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారికి, శస్త్ర చికిత్స నిమిత్తం రూ.6లక్షల 50వేల విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం అందజేశారు. మండల కేంద్రం, దమ్మపేట గ్రామం, బంజారా కాలనీకు చెందిన నిరుపేద యేసు కుమార్తె కాత్యాయని(6), వినికిడి లోపంతో బాధపడుతోంది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, శస్త్ర చికిత్సకు అవసరమైన ఎల్‌ఓసీను మంజూరు చేయించారు. ఈ మేరకు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఆ చిన్నారికి తల్లిదండ్రులు, స్థానిక నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అందజేశారు.

పుస్తక ఆవిష్కరణ..

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ సలహాలు, సూచనల మేరకు ఉపాధ్యాయులు రూపకల్పన చేసిన ఉద్దీపకం పుస్తకాన్ని మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో 3 నుంచి 5వ తరగతుల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు ఆంగ్లం, గణితం తదితర సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏటీడీఓ చంద్రమోహన్, క్రీడల అధికారి గోపాలరావు, ఏఎస్ఓ వెంకట నారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, పీడీ వెంకన్న, పీఈటీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.


ఉద్దీపకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జారే, ఐటీడీఏ అధికారులు

అశ్రద్ధ వహిస్తే సహించేది లేదు

మణుగూరురూరల్: మధ్యాహ్న భోజనం అమలు విషయంలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావులు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయతీ కొండాయిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలను వారు ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సైతం పరిశీలించారు. విద్యారుథలకు సక్రమంగా భోజనం అందించడం లేదని, మూడు రోజుల పాటు అందించాల్సిన కోడిగుడ్డును ఒక సారి మాత్రమే పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై విద్యార్థులకు సరైన రీతిగా ఆహారం అందించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ పల్నాటి వెంకటేవ్వరరావు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వర్కర్లు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

భూసమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని కన్నాయిగూడెం రెవెన్యూ పరిధిలోని గిరిజనుల భూసమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకుడు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం అశ్వారావుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కన్నాయిగూడెంలో 1996కు పూర్వం పట్టాలు ఉండి, దాదాపు 8వేల ఎకరాల్లో సాగు చేస్తున్న 400 మంది గిరిజన రైతులకు నేటికీ హక్కు పట్టాలు ఇవ్వలేదన్నారు. తక్షణమే అర్హులైన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. మరోవైపు, సర్వే నంబర్లు 911, 128, 108, 104లో పూర్వపు పట్టాలు ఉన్నా.. ధరణి పట్టాలు ఇవ్వకుండా రెవెన్యూ శాఖ ఇబ్బందులు పెడుతోందని ఆరోపించారు. నారంవారిగూడెం సమీపంలో ఉన్న 16వందల ఎకరాల భూమిని వీఎస్ఎస్ విధానంలో గిరిజనులకు స్వాధీనం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, నాయకులు చిరంజీవి, మడిపల్లి వెంకటేశ్వరరావు, తుర్సం శ్రీను, వర్షా రాజశేఖర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మణుగూరుటౌన్: అపరిచిత వ్యక్తుల నుంచి వస్తున్న మెసేజ్‌లకు స్పందించడం వల్ల కోల్పోతున్న ఆర్థిక నష్టాన్ని వివరిస్తూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు.

బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని అన్ని బ్యాంకు ప్రతినిధులతో సమావేశమై బ్యాంకు అధికారులు దొంగతనాల పట్ల, నకిలీ వస్తువుల తనఖా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బ్యాంకు ప్రతినిధులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వివిధ పనులపై వచ్చిన ప్రజానీకానికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడగడం చెప్పడం, తెలియని యాప్‌లలో బ్యాంకు వివరాలు పొందుపర్చడం వంటి వాటి వల్ల కలుగుతున్న అనర్థాలపై వివరించారు. సైబర్ నేరాల నియంత్రణకు 1930 వంటి టోల్‌ఫ్రీ నంబర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'భగీరథ' నీటి సరఫరాలో అంతరాయం

ములకలపల్లి: మిషన్ భగీరథ పైపులైన్ పనులు కారణంగా తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం కార్య నిర్వాహక ఇంజనీర్ సి.నళిని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె వివరాలు వెల్లడించారు. ములకపల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామ సమీపంలో సీతారామ ప్రాజెక్టు పైపులైన్ల డైవర్షన్ పనుల కారణంగా నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, అలాగే ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలానికి మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను ఈ నెల 28వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

సమయపాలన పాటించాలి

అశ్వారావుపేటరూరల్: ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంఈఓ ప్రసాదరావు హెచ్చరించారు. బుధవారం అశ్వారావుపేట జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. డిసెంబర్ 1వ తేదీలోపు యూడైస్‌లో ఆధార్ నంబర్లు లేని విద్యార్థుల ఆధార్ నంబర్లను నమోదు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు హరిత, పద్మావతి, షాహినా బేగం, వెంకయ్య, వీరేశ్వరరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

చర్ల: ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ అధిక వడ్డీలను వసూలు చేస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ఫైనాన్స్ వ్యాపారులు గ్రామాల్లో బృందాలుగా తిరుగుతూ పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు గుంజుతున్నారని ఆరోపించారు. కారం రాంబాబు, కారం వీరమ్మ, పండా తిరుపతమ్మ, ఇర్పా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలోనే విక్రయించండి

దుమ్ముగూడెం: రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధిపొందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో అమ్మడం ద్వారా గిట్టుబాటు ధరతోపాటు క్వింటాకి రూ.500 బోనస్ పొందవచ్చని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మట్టా శివాజీ, తోటమల్ల సుధాకర్, లంకా రాంప్రసాద్ పాల్గొన్నారు.

కార్తీక దీపోత్సవం

బూర్గంపాడు: సారపాకలోని ముత్యాలమ్మ గుడి వద్ద పరుశురాం పరివార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రంగవల్లులతో, పూలతో అలంకరించిన శివలింగాకారంలో దీపోత్సవం చేశారు. మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో దీపోత్సవంలో పాల్గొన్నారు. పరుశురాం పరివార్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు సాయికిరణ్ శర్మ, కల్యాణ్, అనిల్, విజయ్, యోగానందరెడ్డి, హనుమంతు, రవికిరణ్, గోవర్ధన్, ప్రమీల, భవానీ, ఇందు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సీతమ్మ



భద్రాచలంటౌన్: భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దుమ్ముగూడెం మండల మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మతో పాటు మరో 15 మంది సభ్యులను నియమిస్తూ తెలంగాణ అగ్రికల్చర్ డైరెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌గా కణితి సమ్మయ్య, సభ్యులుగా ఉబ్బా బాలకృష్ణ, కట్టం వెంకటరమణ, కంగాల నాగయ్య, కారం శివాజీ, కోడి చంటి, కుర్సం రామచిట్టి, సొందె జాన్ బాబు, కట్లూరి ఆదినారాయణ, సొందె తిరుపతిరావు, తెల్లం భీమరాజుతో పాటు పీఏసీఎస్ చైర్మన్, మార్కెట్ కమిటీ అధికారి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిని సైతం కమిటీలో మెంబర్లుగా చేర్చారు. కాగా, చైర్మన్‌గా ఎన్నికైన తెల్లం సీతమ్మ, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు స్వయాన అక్క.

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ


అశ్రిత దివాకర్‌ను అభినందిస్తున్న తహసీల్దార్, ఎంఈఓ

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17, అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభను చాటగా.. వారిని తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంఈఓ సున్నం సమ్మయ్యలు బుధవారం అభినందించారు. ఆయా విద్యార్థులు 8వ తరగతి చదువుతున్న పాడకలపల్లి ఆశ్రిత్ దివాకర్, 10వ తరగతి చదువుతున్న కరుకు ధనుష్‌లతోపాటు, పీడీ చైతన్యకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ రామారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలి

మణుగూరుటౌన్: ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అన్నారు. బుధవారం పీవీకాలనీలోని యూనియన్ కార్యాలయంలో ముఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ సభ్యత్వం చేసిన నాయకులను, కార్యకర్తలను అభినందించారు. మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డిని సింగరేణి సమస్యలపై కలిసి ఐఎన్‌టీయూసీ ఇచ్చిన ఆరు హామీల అమలు గురించి చర్చించనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా సెంట్రల్ పదోన్నతులు వచ్చిన సందర్భంగా త్యాగరాజన్, అల్బర్ట్‌ను ఘనంగా సన్మానించారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లో ఉన్న సమస్యలను కార్మికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లగా ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు పరిష్కారానికి హామినిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి సామా శ్రీనివాసరెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య యాదవ్, షాబుద్దీన్, రాములు, కేంద్ర కార్యదర్శి బుర్రా వెంకటేశ్వర్లు, అన్ని గనుల, శాఖల ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళలు అభివృద్ధి చెందాలి

భద్రాచలంటౌన్: ఆదివాసీ, గిరిజన మహిళలు ఐటీడీఏ సహకారంతో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకుని వ్యాపారపరంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పరిపాలనాధికారి సున్న రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని గోపాలకృష్ణ థియేటర్ ఎదురుగా భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియాబిలటి యూనిట్ మహిళల మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రిషన్ బిస్కెట్ షాపును ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపులోని రాగి, జొన్నతో పాటు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారుచేసిన బిస్కెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఆదివాసీ మహిళలు సొంతంగా మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు తయారు చేసి జీవనోపాధి కల్పించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ భాస్కర్, జేడీఎం హరికృష్ణ, రామ్ కుమార్, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, సమ్మక్క, మంగ వేణి, నాగ ప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి


రోడ్డుపై పడిన గుంతలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం: భద్రాచలం–చర్ల ప్రధాన రహదారిపై తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని, లేని పక్షంలో రహదారి దిగ్బంధం చేపడతామని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కోకన్వీనర్ జానీ పాషా హెచ్చరించారు. మండలంలోని భద్రాచలం–చర్ల ప్రధాన రహదారిపై మరమ్మతులకు గురైన ప్రాంతాన్ని బుధవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇసుక లారీల వల్ల రహదారి పూర్తిగా పాడై నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదం జరుగుతోందని అన్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, గాయాలై ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించిన దాఖలాలు లేవని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భూక్యా చందు, రావులపల్లి పృథ్వి, నోముల రామిరెడ్డి, వాగే కృష్ణ కుమ్మరికుంట సూర్య, జిలకర గంగరాజు, మారెళ్ల కిరణ్, బానోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల సంతాపం

దమ్మపేట: సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ఒక ఉద్యమ కిరణాన్ని కోల్పోయిందని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా అనేక పోరాటాలు చేసిన పోరాటయోధుడు ప్రసాద్ అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

అశ్వారావుపేట నాయకులు..

అశ్వారావుపేటరూరల్: సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటు మృతి చెందడంపై అశ్వారావుపేట సీపీఐ మండల సమితి బాధ్యులు సంతాపం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్‌డి సలీం మాట్లాడుతూ.. ప్రసాద్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో స్థానిక నాయకులు గన్నిన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, ఎస్‌కే రఫీ, పఠాన్ జలాల్ ఖాన్, దోమల అనిల్, అబ్బాస్, జోసెఫ్ రాజు, బలరాం, ఎస్ విజయ్‌కాంత్ ఉన్నారు.


అశ్వారావుపేటరూరల్: పోటు ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

'దీక్షా దివస్'పై విస్తృత సమావేశాలు

బూర్గంపాడు: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన దీక్షా దివస్‌కు పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి కోరారు. బుధవారం ఓ ప్రకటనలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగే దీక్షాదివస్‌ను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

మణుగూరురూరల్: ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, మండల కో కన్వీనర్ బొలిశెట్టి నవీన్, నాయకులు ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహరావు, ఆవుల నర్సింహరావు, మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్, కలగూర శంకర్, కాటిబోయిన సుజాత, ఉప్పుతల రామారావు, బర్ల సురేష్, హబీబ్, మూస, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన దీక్షను పురస్కరించుకుని చేపట్టనున్న దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ భవన్ వద్ద దీక్షా దివాస్ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జున్‌రావు, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, నక్కనబోయిన పాపారావు, చంచు రామ్మూర్తి, కంసాని సత్యనారాయణ, శివ్వారపు డాక్టర్‌బాబు, నజీర్ షోను, ఎస్‌కె.నయీం తదితరులు పాల్గొన్నారు.


మణుగూరురూరల్: సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు